## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, విసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386    85220 22029

Land Line No : 08517 224194



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక



తెలంగాణ - శ్రీ ప్రస్థానం




Call : 8522022029, 9491628386



కర్నూలు సంపుటి : 03 సంచిక : 343    బుధవారం 13-03-2024    పేజీలు :04    వెల:రూ.2.00


## దేశవ్యాప్తంగా మరో 10 వందే భారత్ రైళ్లు



జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేవంత్



న్యూఢిల్లీ/హైదరాబాద్,మార్చి12: ఒకేసారి దేశవ్యాప్తంగా 10 వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వర్చువల్ విధానంలో ప్రధాని మోదీజెండా ఊపి ప్రారంభించారు. వీటితో మొత్తం ఈ రైళ్ల సంఖ్య 51కి చేరుకుంది. ప్రధాని మోదీ ప్రారంభించిన రైళ్లలో సికింద్రాబాద్–విశాఖపట్నం, అహ్మదాబాద్–ముంబై సెంట్రల్, మైసూరు–డాక్టర్ ఎంజీఆర్ సెంట్రల్ (చెన్నై), పాట్నా–లక్నో, న్యూ జల్పైగురి–పాట్నా, పూరీ–విశాఖపట్నం, లక్నో–డెహ్రాడూన్, కలబురగి – సర్ ఎం విశ్వేశ్వరయ్య, రాంచీ – వారణాసి, ఖజురహో–ఢిల్లీ (నిజాముద్దీన్) ప్రాంతాలు ఉన్నాయి. ఈ రైళ్లు 45 రూట్లలో ప్రాయణించనున్నాయి. పూరీనుంచి విశాఖ, సికింద్రాబాద్ నుంచి విశాఖ మధ్య వందేభారత్ పరుగులు మొదలయ్యాయి. అహ్మదాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ రెండు సహా మొత్తం 10 కొత్త హైస్పీడ్ వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్‌పై మరోసారి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యానంతరం వచ్చిన ప్రభుత్వాలు రాజకీయ స్వార్థానికి ప్రాధాన్యం ఇచ్చాయని దేశాభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. అందుకు భారతీయ రైల్వే వ్యవస్థే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. దానికి భిన్నంగా పాలన చేస్తున్నట్టు వివరించారు. పలు రైల్వే ప్రాజెక్టు, వందేభారత్ ట్రైన్స్ నేటి యువత ఉజ్వల భవిష్యత్తుకు భరోసా అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి పని రైల్వేను ప్రభుత్వ బడ్జెట్‌లో చేర్చడం. దీని వల్ల ఇప్పుడు ప్రభుత్వ నిధులు రైల్వే అభివృద్ధికి వినియోగిస్తున్నామన్నారు. 10 కొత్త రైళ్లలో రెండు విశాఖపట్నం నుంచి ప్రారంభమవుతున్నాయి. దీంతో ఏపీ నుంచి వడిచే వందేభారత్ రైళ్లు మూడుకు చేరుకుంది. కొత్త రైళ్లు పూరీ–విశాఖ, సికింద్రాబాద్–విశాఖపట్నం మధ్య నడుస్తున్నాయి. ఈ సందర్భంగాడివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ 'విశాఖపట్నం మీదుగా రెండు రైళ్లు నడుస్తున్నాయి. ఒకటి పూరీ–విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్, మరొకటి సికింద్రాబాద్–విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్. పూరీ–విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. 'విశాఖపట్నం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రెండు కొత్త రైళ్లను ప్రధానమంత్రి వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. దీంతోపాటు వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ పేరుతో ఏర్పాటు చేసిన స్టాల్స్ సహా అనేక ఇతర ప్రాజెక్టులను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేశారు. 2010లో ఢిల్లీ నుంచి వారణాసి వరకు మొదటి వందే భారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. ప్రస్తుతం భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో మొత్తం 41 రైళ్లు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. హైదరాబాద్‌లో జరిగిన వర్చువల్ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్టీసీలో కొత్తగగా 25 ఎలక్ట్రిక్ బస్సులు



నెక్లెస్ రోడ్డులో ప్రారంభించిన భట్టి

ఆర్టీసీ బలోపేతంతో పాటు, రక్షణకు చర్యలు



హైదరాబాద్,మార్చి12: రాష్ట్రంలో టీఎస్ ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చేశాయి. మంగళవారం నాడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... 25 ఎలక్ట్రిక్ బస్సులను ఈరోజు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గతంలో ఆర్టీసీ సిబ్బంది జీతాల కోసం ఇబ్బంది పడేవారని.. ఆర్టీసీ ఆస్తులను కోల్పోతుందనే ఆందోళన ఉండేదన్నారు. ఆర్టీసీ కార్మికులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో సింగరేణి, ఆర్టీసీ సంస్థల్లోనే వేల సంఖ్యలో ఉద్యోగులు ఉంటారని డిప్యూటీ సీఎం అన్నారు. టీఎస్ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం అందుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడు కుంటుందన్నారు. మహాలక్ష్మిగా కీర్తించే మహిళలు గౌరవంగా బస్సులో ప్రయాణిస్తున్నారన్నారు. మహిళల టికెట్ డబ్బులను ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ఒక కార్మికుడిలా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను మూడు నెలల్లోనే అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు సరికొత్త బస్సులను అందుబాటులోకి తెస్తోంది. సంస్థ కొత్తగా 22 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ జెండా ఊపి ప్రారంభించారు. పాత మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల స్థానంలో 5వందల బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అద్దె ప్రతిపాదికన తీసుకుంటున్న 5వందల ఎయిర్ కండిషన్డ్ బస్సులు...ఆగస్టు నాటికి ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. ఛార్జింగ్ కోసం బీహెచ్ఈఎల్, మియాపూర్, కంటోన్మెంట్, హెచ్‌సీయూ, రాణిగంజ్ డిపోల్లో 33 కేవీ పవర్ లైన్లను ఆర్టీసీ తీసుకుంది. నగరంలోని అన్ని రూట్లలోనూ ఏసీ బస్సులు నడవనున్నాయి. మరోవైపు ఆర్టీసీ సొంతంగా...565 డీజిల్ బస్సులు సమకూర్చుకోవాలని నిర్ణయించింది. 300 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు, 140 ఆర్డినరీ బస్సులు, 125 మెట్రో డీలక్స్‌లు ఉండనున్నాయి. ఈ బస్సులన్నింటిలో మహిళలలు ఉచిత ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 100 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఇందులో మహాలక్ష్మి పథకం కోసం 90 ఎక్స్‌ప్రెస్ బస్సులను కేటాయించామన్నారు. హైదరాబాద్-- శ్రీశైలం మార్గంలో తొలిసారి 10 ఏసీ రాజధాని సర్వీసులను నడుపుతున్నామన్న ఆయన, ఆర్టీసీ చాలా ఆరోగ్యంగా ఉందని, దానికి కారణం ప్రభుత్వమేనని కొనయాడారు. ఆర్టీసీ ఉద్యోగులు ఏడేళ్లుగా ఎదురు చూస్తున్న 21 శాతం ఫిట్ మెంట్ ప్రకటించిన ఒదుకు సీఎం, డిప్యూటి సీఎం, మంత్రులకి సజ్జనార్ ధన్యవాదాలు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే చాలా కొత్త బస్సులు విడుదల చేసిందన్న ఆర్టీసీ ఎండీ, ఇప్పుడు మరో 22 కాలుష్యరహిత బస్సులు ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. కొత్త ప్రారంభించిన ఎలక్ట్రికల్ నాన్ ఏసీ బస్సులు మహలక్ష్మి పథకానికి అనుసంధానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుం డటం తో... ఆర్టీసీ బస్సులు అన్ని కిక్కిరిసిపోతున్నాయి.

## పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు



**లీకేజీలకు ఆస్కారం లేకుండా కఠిన చర్యలు**

**అధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు**


**నో సెల్‌ఫోన్ జోన్‌గా పరీక్షా కేంద్రాలు**

**చర్యలకు ఉపక్రమించిన అధికారులు**

హైదరాబాద్,మార్చి12 :పదో తరగతి పరీక్షల నిర్వహణ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. గతంలో అక్రమాలు జరిగిన నేపథ్యంలో పక్కాగా పరీక్షల నొఇర్వహణకు ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే ఈసారి కఠిన ఆంక్షలతో పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నారు పరీక్షా కేంద్రాలవద్ద నో సెల్ ఫోన్ జోన్స్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష జరిగేంత వరకూ అవసరమైతే జామర్లతో సిగ్నల్స్ ఆఫ్ చేయించే యోచనలో అధికారులు ఉన్నారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, స్క్వాడ్, సిబ్బందికి ఫోన్లను అందుబాటులో లేకుండా చూడనున్నారు. రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రం నుంచి ప్రశ్న పత్రాలు బయటికి వెళ్లకుండా, మాస్ కాపీయింగ్ జరుగకుండా కట్టుదిట్టంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గత ఏడాది జరిగిన ఘటనల నేపథ్యంలో ఈసారి పక్కాగా పరీక్షలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 18 నుంచి ఎప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. 5.80 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ క్రమంలో మార్చి 18 నుంచి పదోతరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. గతేడాది వాట్సాప్‌లో ప్రశ్నపత్రాలు హల్‌చల్ చేసిన నేపథ్యంలో అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పరీక్షాకేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్క్వాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఇక తనిఖీలకు వచ్చే అధికారులు, కలెక్టర్లు, పోలీస్, విద్యాశాఖ ఉన్నతాధికారులు సెంటర్లల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లడాన్ని అనుమతించరు. వీరు తమ సెల్‌ఫోన్లను పరీక్ష కేంద్రం వెలుపలే పెట్టాల్సి ఉంటుంది. పోలీసులు తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షల నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా 2,676 పరీక్షాకేంద్రాలను ఏర్పా టు చేశారు.ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి. పరీక్షల నిర్వహణ దృష్ట్యా రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఏమైనా సమస్యలుంటే 040 -23230942 నంబర్‌ను సంప్రదించవచ్చు. ఈ పరీక్షల నిర్వహణ దృష్ట్యా ఇప్పటికే 12 మంది ఉన్నతాధికారులను జిల్లాస్థాయి అబ్జర్వర్లుగా నియమించారు. విద్యార్థుల హాల్‌టికెట్లను ఇప్పటికే స్కూళ్లకు పంపించగా, విద్యార్థులు నేరుగా వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్నిచ్చారు. విద్యార్థులు హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో పరీక్షాకేంద్రాల సమీప స్టేషన్ వరకు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఎస్సెస్సీ బోర్డు నామినల్‌రోల్స్, ఫొటో అటెండెన్స్ షీట్లు జిల్లాలకు చేర్చగా, తాజా గా ఓఎమ్మార్, ప్రశ్నపత్రాలు, సమాధానాల రాసే పేపర్లు, బుక్‌లెట్‌లను జిల్లాలకు పంపిస్తున్నది.పదోతరగతి పబ్లిక్ పరీక్షల హాల్‌టిక్కెట్లు మార్చి 7న విడుదలైన సంగతి తెలిసిందే. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచారు. పదోతరగతి రెగ్యులర్ విద్యార్థులతోపాటు, ప్రైవేట్, ఓపెన్ స్కూల్, కూడా విడుదల చేశారు. తమతమ పాఠశాలల లాగిన్ వివరాలతోపాటు.. తమ పేరు, జిల్లా పేరు, పాఠశాల పేరు, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. షెడ్యూలు ప్రకారం మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 21న థర్డ్ లాంగ్వేజ్, మార్చి 23న మ్యాథమెటిక్స్, మార్చి 26న ఫిజికల్ సైన్స్, మార్చి 28న బయలాజికల్ సైన్స్, మార్చి 30న సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక ఏప్రిల్ 1న ఓరియంటెల్ పేపర్–1, ఒకేషనల్ కోర్సులకు, ఏప్రిల్ 2న ఓరియంటెల్ పేపర్–2 పరీక్ష నిర్వహించనున్నారు.

## కావాలనే కూర్చున్నా.. ఎవరికీ తల వంచను: భట్టి

హైదరాబాద్: యాదాద్రి లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేశామని భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి భట్టి యాదాద్రిని దర్శించుకున్నారు. వేదపండితులు ఆశీర్వాదిస్తుండగా భట్టి చిన్న పీటపై కూర్చోవడంతో దళితులకు ఇచ్చే గౌరవం ఇదేనా అని నెటిజన్లు, ప్రతిపక్షాలు ట్రోల్ చేశాయి. ఈ సందర్భంగా ఆయన రీకౌంటర్ ఇచ్చారు. పేదలకు ఇళ్ల స్థలాలు పథకాన్ని విజయవంతం చేయాలని ప్రార్థించామని, యాదాద్రిలో కావాలనే చిన్న పీట మీద కూర్చున్నానని, సోషల్ మీడియాలో అర్థం లేకుండా ట్రోల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని శాసిస్తున్నానని, ఎవరో ఎక్కడో కూర్చోపెడితే అక్కడ కూర్చునే వ్యక్తిని కాదు అని, తానేవరికీ తల వంచను అని, తాను ఆత్మగౌరవంతో జీవించే మనిషినని భట్టి వివరణ ఇచ్చారు.



## హర్యానా కొత్త సీఎంగా నయాబ్ సింగ్ సైనీ

ఎంపిక చేసిన బిజెపి అధిష్టానం

అభినందించిన బిజెపి శ్రేణులు



చండీఘడ్,మార్చి12 : హర్యానాలో బీజేపీ సీనియర్ నేత, సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ రాజీనామా నేపథ్యంలో కొత్త సీఎంకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా పార్టీ నుంచి వెలువడింది. హర్యానా కొత్త సీఎంగా నయాబ్ సింగ్ సైనీని ఎంపిక చేసినట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో సైనీ సాయంత్రం 5 గంటలకు హర్యానా సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నయాబ్ సింగ్ సైనీ ప్రస్తుతం హర్యానా బీజేపీ అధ్యక్షుడు, కురుక్షేత్ర లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఉన్నారు. సైనీ జనవరి 25, 1970న అంబాలాలోని చిన్న గ్రామమైన మిజాపూర్ మజ్రాలో కుటుంబంలో జన్మించారు. ఆయన ముజఫర్‌పూర్‌లో బి.ఆర్. అంబేద్కర్ బీహార్ విశ్వవిద్యాల యం నుంచి. బీఏ, ఎల్ఎల్‌బీ డిగ్రీలు పొందారు. అతను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో కూడా గతంలో చేరారు. ఆ తర్వాత అతను మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలుసుకుని, అతనిచే ప్రభావితమయ్యారు. ఆ తర్వాత అతను బీజేపీలో చేరి అంబాలా కంటోన్మెంట్‌లో అధ్యక్షుడితో సహా పార్టీలో అనేక పదవుల్లో పనిచేశారు. నయాబ్ సింగ్ సైనీకి 1996 నుంచి బీజేపీతో అనుబంధం ఉంది. 2002లో భారతీయ జనతా పార్టీ యువమోర్చా, అంబాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

# శ్రీ ప్రస్థానం

## సంపాదకీయం

## ఇటు కూడికలు... అటు తీసివేతలు

సార్వత్రిక ఎన్నికల్లో కత్తులు దూస్తున్న ఎన్డీఏ, ఇండి–కూటముల్లో పరస్పర భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. ఎన్డీఏలో చేరికల పర్వం కొనసాగుతుంటే, ఇండి కూటమి నుంచి ఒక్కొక్కరుగా జారుకుంటున్నారు. బిహార్ సీఎం నితీశ్ కుమార్ విపక్ష కూటమి వీడి ఎన్డీఏలో చేరడం ఆ కూటమికి శరాఘాతంగా మారింది. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీకి సీట్లు ఇచ్చే ప్రసక్తే లేదంటూ మమత బెనర్జీ బాంబు పేల్చారు. ఆమ్ ఆద్మీ పార్టీతో ఢిల్లీ సహా ఇతర రాష్ట్రాల్లో పొత్తు కుదిరినా.. పంజాబ్‌లో మాత్రం సాధ్యం కాలేదు. కమ్యూనిస్టులతో కేరళలో వైరం, బయట స్నేహం అన్నట్టుగా కాంగ్రెస్ కలహాల కాపురం సాగిస్తోంది. మొత్తంగా విపక్ష కూటమిలో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి ఎజెండా, ప్రధాని అభ్యర్థిని ప్రకటించకపోవడం ప్రతికూలాంశాలు కాగా.. అనైక్యత, పరస్పర అపనమ్మకం కూడా ఆ కూటమిలో చాలా ఎక్కువగా కనిపిస్తోంది. మోదీని గద్దె దించడమే తమ లక్ష్యం అన్నట్టుగా వ్యవహరిస్తోంది తప్ప.. తాము గద్దెనెక్కితే ఏం చేస్తామన్నది ప్రజలకు చెప్పలేకపోతోంది. గత పదేళ్లలో ఎన్డీఏ పాలనలో దేశంలో మౌలిక వసతులతో పాటు వివిధ రంగాల్లో జరిగిన అభివృద్ధి, మెరుగుపడ్డ ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ దేశాల్లో పెరిగిన ప్రతిష్ట, పరపతి, చివరి వరుసలో ఉన్న లబ్దిదారుడి వరకు చేరుతున్న సంక్షేమం, ఉచిత రేషన్ సహా అనేకాంశాలు ఆ కూటమికి బలాలుగా మారాయి. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం వంటి చర్యలతో ఇచ్చిన హామీలను ఎలాగైనా సరే అమలు చేస్తుందన్న నమ్మకాన్ని పెంచాయి. దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకోగలదు అన్న విశ్వాసాన్ని కల్గించాయి. దీంతో మళ్లీ ఈసారి గెలిచేది బీజేపీయేనన్న భావన దేశవ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీల్లో పెరిగింది. అందుకే అన్ని పార్టీల చూపు ఆ వైపే ఉంది. ఐదేళ్ల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ దేశవ్యాప్తంగా సొంతంగానే 303 సీట్లు సాధించింది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో కూడిన భారతదేశ దక్షిణ ప్రాంతంలో మొత్తం 129 సీట్లు ఉన్నాయి. వీటిలో కర్ణాటక, తెలంగాణలో మినహా మరెక్కడా బీజేపీ గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అసలు ఖాతాయే తెరవలేదు. ఈ రాష్ట్రాల్లో బీజేపీ సంస్థాగతంగా బలంగా లేకపోవడంతో ఘోర పరాజయం చవిచూడాల్సి వచ్చింది. ఈ ఐదేళ్లలో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి కాస్త మెరుగుపడినప్పటికీ.. ఒంటరిగా పోటీ చేసి గెలుపొందే బలం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పరిస్థితిలో మార్పు లేదు. బిహార్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో బీజేపీ బలంగానే ఉన్నప్పటికీ.. వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలుపొందాలంటే సొంత బలం మాత్రమే సరిపోదని కాషాయదళం భావిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్న పార్టీలతో పొత్తుల ద్వారా ప్రయోజనం పొందవచ్చని, సొంతంగా కొన్ని సీట్లతో పాటు మిత్రపక్షానికి వచ్చే సీట్లు ఎన్డీఏ కూటమికి అదనపు బలాన్ని ఇస్తాయని కమలనాథులు అంచనా వేస్తున్నారు. అంతేకాదు.. తమ పాతమిత్రులను ప్రత్యర్థి వర్గంలో ఉంచడం వల్ల నష్టమే తప్ప లాభం లేదని కూడా భావిస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో అప్నాదళ్, రాష్ట్రీయ లోక్‌దళ్ వంటి పార్టీలకు కొన్ని సామాజికవర్గాల్లో మద్దతు ఉంది. అయితే కేవలం వారి మద్దతుతోనే ఎన్నికల్లో గెలుపొందడం సాధ్యం కాదు. అందుకే ఆ పార్టీ బీజేపీతో కలిసి నడిస్తే.. ఒకట్రెండు సీట్లు, వాటిని గెలిపించుకుంటే కేంద్ర మంత్రివర్గంలో చోటు లభిస్తోంది. ఈ చిన్న పార్టీని కలుపుకోవడం వల్ల కనీసం 2–3 శాతం ఓట్లు బీజేపీకి కూడా అదనంగా వచ్చి చేరుతున్నాయి. స్వల్ప తేడాతో విజయం తారుమారయ్యే పరిస్థితుల్లో ఒక్క ఓటు కూడా కీలకమే. 2019 సార్వత్రిక ఎన్నికల్లో యూపీలో బీజేపీ స్కోర్ తగ్గడం ఆర్ఎల్డీ పాత్ర ఉంది. రాష్ట్రం మొత్తం జనాభాలో జాట్ల సంఖ్య కేవలం 3 శాతమే అయినప్పటికీ.. పశ్చిమ యూపీలోని 6 జిల్లాల్లో వారి జనాభా 10 శాతం వరకు ఉంది. జాట్ల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న పశ్చిమ యూపీలోనే బీజేపీ సీట్లు కోల్పోయింది. అందుకే చిన్న పార్టీలనైనా సరే బీజేపీ కలుపుకుంటూ మందుకు సాగుతోంది. మిషన్ 400 ప్లస్ సాధనలో ఈ పార్టీలతో దోస్తీ అవసరమేనని కమలనాథులు భావించారు. సాధారణంగా ఏ రాజకీయ పార్టీ అయినా ఇతరులతో కలిసి అధికారంలో భాగం పంచుకోవడం కంటే సొంతంగా బలపడి గెలుపొందాలని చూస్తుంది. ఇందుకు భారతీయ జనతా పార్టీ కూడా మినహాయింపు కాదు. ఈ దిశగా ఆ పార్టీ చేసిన ప్రయత్నాలు కొన్ని చోట్ల ఫలించినా.. మరికొన్ని చోట్ల ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. మహారాష్ట్రలో చిరకాల మిత్రపక్షం శివసేనతో కలిసి సాగించిన ప్రయాణంలో ఆ రాష్ట్రంలో ఒకప్పుడు శివసేన పెద్దన్న పాత్ర పోషిస్తే.. ఆ పార్టీ సర్దుబాటు చేసిన సీట్లలో బీజేపీ పోటీ చేసేది. కాలక్రమంలో బీజేపీ సొంతంగా బలపడేకొద్దీ శివసేనతో విబేధాలు పెరిగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో చెరిసగం సీట్లలో పోటీ చేసినప్పుడు బీజేపీ ఎక్కువ సీట్లలో గెలుపొంది, శివసేన తక్కువ సీట్లకు పరిమితం కావడంతో ఈ అంతరం మరింత పెరిగింది. చివరకు పొత్తు ధర్మాన్ని కాదని శివసేన ప్రతిపక్షాలతో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, ఆ శివసేన చీల్చి బీజేపీ మళ్లీ ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకోవడం అందరికీ తెలిసిన విషయాలే. ఈ ఘటనల తర్వాత బీజేపీ ఆ రాష్ట్రంలో పెద్దన్న పాత్రకు ఎదిగింది. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో మూడింట రెండొంతుల సీట్లు బీజేపీ పోటీ చేస్తుండగా.. మిగతా స్థానాల్లో శివసేన, ఎన్సీపీ చీలిక వర్గాలు పోటీ చేసేలా సర్దుబాటు ఒప్పందం కుదిరింది.

## అక్రమ షెడ్ల నిర్మాణాలపైఅక్రమ షెడ్ల నిర్మాణాలపై పట్టింపేది..?

కాసులు ఇస్తే అనుమతులతో పనిలేదు.

పెద్దపెద్ద అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేని టౌన్ ప్లానింగ్

అధికారులు పేదలపై మాత్రం తమ ప్రతాపం చూపించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

ఫిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు పరిశీలిస్తాం అంటూ బుకాయిస్తున్నారు.

అక్రమ షెడ్ల నిర్మాణాలపై పట్టింపేది..?








శ్రీ ప్రస్థానం జిల్లా ప్రతినిధి : మల్కాజ్గిరి అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో కాసులు ఇస్తే అనుమతులతో పనిలేదు. ఎలాంటి నిర్మాణమైన చక చక కానియేచ్చు. ఫిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు అంటారు. భవిష్యత్తులో తమకు ఎలాంటి ఇబ్బంది రావద్దు అనే దూరదృష్టితో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేశాను జవాబు ఇస్తారు. చర్యలు ఏవి..? అని ప్రశ్నిస్తే మాత్రం నోటీసులు ఇచ్చాం, టాస్క్ ఫోర్స్ కు తెలియజేశాం, ఇక మా చేతులో ఏమీ లేదు అంటూ తప్పించుకుంటారు. కానీ నిరుపేదలు బలహీనులపై మాత్రం ప్రతాపం చూపించి ముందు వెనుక చూడకుండా కూల్చివేతలు చేయిస్తారు. అల్వాల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్న నిర్వాహకం.జనావాసాల మధ్య అక్రమ షెడ్లు, గోదాంల నిర్మాణంసాధారణంగా భవన నిర్మాణానికి జీ ప్లస్ టూ అనుమతులు లేదా జీ ప్లస్ ఫైవ్ అనుమతులు జారీ చేస్తారు. జనావాసాల మధ్య భారీ గోదాంలు లేదా షెడ్లు నిర్మాణం చేసేందుకు మాత్రం ఎటువంటి అనుమతులు జారీ చేయరు. కానీ అల్వాల్ సర్కిల్ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.133 డివిజన్ మచ్చ బొల్లారం 134 అల్వాల్ డివిజన్ 135 వెంకటాపురం డివిజన్ పరిధిలో 200 గజాలకు సెల్లార్ జి ప్లస్ ఫైవ్ ఇలాంటి వారి కైతే ఎలాంటి పర్మిషన్ ఉన్నా లేకున్నా కట్టుకోవచ్చు. అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పుకుంటూ ఎవరు ఆపుతారో చూస్తాం అన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఇదే రోడ్డులో రాక్ ల్యాండ్ మరో వ్యక్తి మరో భారీ షెడ్డును నిర్మించాడు. దానికి టౌన్ ప్లానింగ్ అధికారులు జవాబు ఇవ్వాలి ఇంత భారీ ఎత్తున అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది.అక్రమ నిర్మాణమని నోటీసులు ఇచ్చినప్పటికీ..ప్రధాన రహదారిలో ఓ వ్యక్తి భారీ ఎత్తున పెద్ద షెడ్డు నిర్మాణం చేపట్టాడు. కాగా నిర్మాణంపై ఫిర్యాదులు అందుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు నిర్మాణం గోడపై అంటించి హెచ్చరికలు జారీ చేశారు. కొద్ది రోజులు ఆగిన నిర్మాణం ప్రస్తుతం పూర్తయ్యే దశలో ఉండటం గమనార్హం. నోటీసులు ఇచ్చి హెచ్చరికలు చేసినా ఆ నిర్మాణం కొనసాగుతుందంటే వ్యవహారం ఏ రీతిలో జరిగి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.అక్రమ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి సదరు నిర్మాణాలకు ముందస్తుగా టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇస్తారు. నోటీసు సమయం పూర్తయినప్పటికీ సరైన రీతిలో నిర్మాణదారుడి నుంచి స్పందన రాకపోతే ఆ నిర్మాణాన్ని కూల్చేయాల్సిందిగా టాస్క్ ఫోర్స్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్తారు. కానీ ఇక్కడ అక్రమ నిర్మాణాల విషయంలో తమ తప్పు ఏమీ లేదు అనిపించుకునే విధంగా మాత్రమే టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు పని కానిస్తున్నారు. కానీ సదరు నిర్మాణాన్ని పూర్తిగా ఆపేయడం గాని లేదా కూల్చివేసే దిశగా గాని అడుగులు వేయడం లేదు. అక్రమ నిర్మాణాలపై ఏమి చర్యలు తీసుకున్నారు అని ప్రశ్నిస్తే వారి నుంచి వచ్చే మొదటి సమాధానం చూస్తాం.. పరిశీలిస్తామని, నోటీసులు ఇచ్చామని టాస్క్ ఫోర్స్ అధికారులకు సిఫార్సు చేశాం అని మాత్రమే తప్ప మరో విషయం ఉండదు.భవిష్యత్తులో ప్రమాదాలు తప్పవు..జనావాసాల మధ్య అక్రమ షెడ్లు, గోదాంలు నిర్మించి వివిధ కార్యకలాపాలకు వినియోగిస్తే సికింద్రాబాద్ లో జరిగిన అగ్ని ప్రమాదం తరహాలో భవిష్యత్తులో అదే తరహా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అనుమతులు తీసుకొని భారీ నిర్మాణాలు చేపట్టిన భవనాల్లోనే సరైన జాగ్రత్తలు పాటించకపోవడం ప్రమాదాలకు దారితీస్తోంది. అలాంటి సందర్భంలో ఇలా అక్రమంగా నిర్మించిన షెడ్ల నిర్మాణాల పట్ల ఏమాత్రం జాగ్రత్తలు తీసుకుంటారో



తెలియదు. ఇలాంటి తరుణంలో ఎక్కడికక్కడ గోదాంలు షెడ్ల నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉంది.కఠిన చర్యలు తీసుకునే విషయంలో అల్వాల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. ప్రమాదకరంగా గోదాంలు, షెడ్ల నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు పేదలు, బలహీనులు చేసుకుంటున్న నిర్మాణాలపై ఉక్కు పాదం మోపే ప్రయత్నం చేస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ఇటీవలే రంగారెడ్డినగర్ డివిజన్ లో 50 గజాల స్థలంలో దశాబ్దాలుగా ఉంటూ నిర్మాణం చేపట్టగా ఫిర్యాదులు వచ్చాయంటూ ఆగమేఘాల మీద కూల్చివేతకు వచ్చారు టౌన్ ప్లానింగ్ అధికారులు. ఫిర్యాదులు వచ్చాయంటూ పెద్దపెద్ద అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేని టౌన్ ప్లానింగ్ అధికారులు పేదలపై మాత్రం తమ ప్రతాపం చూపించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

# అమల్లోకి వచ్చిన సీఏఏ

న్యూఢిల్లీ, మార్చి 12, (న్యూస్ పల్స్) దేశంలో సీఏఏ అమల్లోకి వచ్చింది. పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేసేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. సీఏఏ అమలు తర్వాత, ఇప్పుడు 31 డిసెంబర్ 2014న లేదా అంతకు ముందు బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ నుండి భారతదేశంలోకి ప్రవేశించిన హిందువులు, జైనులు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు ఐదేళ్లపాటు ఇక్కడ నివసించిన తర్వాత భారత పౌరసత్వం పొందుతారు. ఆరు కమ్యూనిటీలకు భారత ప్రభుత్వ పౌరసత్వం లభించనుంది.సీఏఏ డిసెంబర్ 2019లో ఆమోదించబడింది. తరువాత దానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది. అయితే దీనికి వ్యతిరేకంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరసనలు ప్రారంభమయ్యాయి. ఈ చట్టం ఇప్పటి వరకు అమలు చేయలేదు. ఎందుకంటే దీని అమలుకు సంబంధించిన నియమాలు ఇంకా అమల్లోకి రాలేదు.డిసెంబర్ 11, 2019న రాజ్యసభ సీఏఏ ని ఆమోదించిన తర్వాత రాష్ట్రంలో భారీ నిరసనలు జరిగాయి. ఆందోళనకారులు భద్రతా దళాలతో ఘర్షణ పడ్డారు. అనేక పట్టణాలు, నగరాల్లో కర్ఫ్యూ విధించే పరిస్థితి వచ్చింది. లోక్‌సభ ఎన్నికలకు ముందే సీఏఏ నిబంధనలను నోటిఫై చేసి అమలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గతంలో ప్రకటించారు. సీఏఏ అమలు తర్వాత టీఎంసీ సహా అనేక ప్రతిపక్ష పార్టీలు, సంస్థలు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. నిరసన తెలుపుతామని హెచ్చరించాయి. ప్రజల పట్ల వివక్ష చూపే దేనినైనా తాను వ్యతిరేకిస్తానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. మరోవైపు, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్లలో ముస్లింలు మెజారిటీగా ఉండగా, హిందువులు, ఇతర కులాలు మైనారిటీలుగా ఉన్నారని ప్రభుత్వం తెలిపింది.నిజానికి 2019లో సీఏఏ చట్టానికి పార్లమెంటు నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చినప్పుడు ఈశాన్య రాష్ట్రాలతో సహా అనేక రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని, అందుకే ముస్లింలను ఇందులో చేర్చలేదని ఆందోళనకారులు తెలిపారు. అనేక రాష్ట్రాల్లో నిరసనల దృష్ట్యా, ప్రభుత్వం ఆ సమయంలో సీఏఏ ని నిలిపివేసింది. అయితే ఈ అంశంపై ఎప్పటికప్పుడు చర్చలు జరుగుతూనే ఉన్నాయి.దేశంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని (సీఏఏ) అమలు చేసేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇప్పుడు దేశంలో సీఏఏ అమల్లోకి వచ్చింది. సీఏఏ అమలు తర్వాత, ఇప్పుడు 31 డిసెంబర్ 2014న లేదా అంతకు ముందు బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ నుండి భారతదేశంలోకి ప్రవేశించిన హిందువులు, జైనులు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు ఐదేళ్లపాటు ఇక్కడ నివసించిన తర్వాత భారత పౌరసత్వం పొందుతారు. ఆరు కమ్యూనిటీలకు భారత ప్రభుత్వ పౌరసత్వం లభించనుంది. సీఏఏ డిసెంబర్ 2019లో ఆమోదించబడింది. తరువాత దానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది. అయితే దీనికి వ్యతిరేకంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరసనలు ప్రారంభమయ్యాయి. ఈ చట్టం ఇప్పటి వరకు అమలు చేయలేదు. ఎందుకంటే దీని అమలుకు సంబంధించిన నియమాలు ఇంకా అమల్లోకి రాలేదు.సీఏఏ అమలు తర్వాత టీఎంసీ సహా అనేక ప్రతిపక్ష పార్టీలు, సంస్థలు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. నిరసన తెలుపుతామని హెచ్చరించాయి. ప్రజల పట్ల వివక్ష చూపే దేనినైనా తాను వ్యతిరేకిస్తానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. మరోవైపు, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్లలో ముస్లింలు మెజారిటీగా ఉండగా, హిందువులు, ఇతర కులాలు మైనారిటీలుగా ఉన్నారని ప్రభుత్వం తెలిపింది.నిజానికి 2019లో సీఏఏ చట్టానికి పార్లమెంటు నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చినప్పుడు ఈశాన్య రాష్ట్రాలతో సహా అనేక రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని, అందుకే ముస్లింలను ఇందులో చేర్చలేదని ఆందోళనకారులు తెలిపారు. అనేక రాష్ట్రాల్లో నిరసనల దృష్ట్యా, ప్రభుత్వం ఆ సమయంలో సీఏఏ ని నిలిపివేసింది. అయితే ఈ అంశంపై ఎప్పటికప్పుడు చర్చలు జరుగుతూనే ఉన్నాయి.

## అల్వాల్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ ల యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు.



ప్రజలకు అనునిత్యం అండగా ఉండి బాధితుల తరపున మాట్లాడే గొంతుక జర్నలిస్టుగా తమ గొంతును వినిపించేందుకు అలుపెరగని పోరాటం చేస్తున్న ఈనాడు రమణ మరియు మహా న్యూస్ మాజీ అధ్యక్షుడు సుక్క రవిశంకర్ మరియు రమణ బలపరచి అందరి అంగీకారం ఏనుకోనారు గౌరవ అధ్యక్షురాలు సువర్ణ(జనం సాక్షి)రిపోర్టర్ వాసు అద్యక్షుడు(సమాజం న్యూస్), నాగారాజు (స్వతంత్ర) రిపోర్టర్ ఉపఅధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిగా రఘురాజు(ఎస్.ఎస్.వి టివి5), కోశాధికారి రవి గౌడ్ (నేటిమానదేశం), సంయుక్త కార్యదర్శి .ఆంథోనీ సుందర్ రాజన్ (శ్రీ ప్రస్థానం పేపర్). సలహాదారుడుగా.నాగరాజు(మెట్రోటీవీ)సలహాదారులు సిద్దు. చింతలదశరథ్ (సుదినం పేపర్) సలహాదారులుగా సిద్దు, ఉదయ శ్రీ,లను కమిటీ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బదిలీపై వచ్చిన నూతన ఎంపీడీవోని మర్యాదపూర్వకంగా సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు?

ప్రజల సమస్యల పై దృష్టి సాధిస్తాం?

సమస్యలకు పరిష్కార మార్గాన్ని

చూపుతాం?ఎంపీడీవో శ్రీనివాసులు



నర్సాపూర్ ప్రతినిధి (శ్రీ ప్రస్థానం)మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రానికి నూతనంగా బదిలీపై వచ్చిన ఎంపీడీవో శ్రీనివాస్ ని "రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్" సభ్యులు మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ కౌడిపల్లి మండల ప్రజలు పరిసర ప్రాంతా గ్రామ ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే స్పందించి గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేసే దిశగా నడుస్తామన్నారు. ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, భరత్ గౌడ్, జమీర్ పాల్గొన్నారు.

## జైసల్మేర్‌లో కుప్పకూలిన తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్



జైపూర్: రాజస్థాన్‌లోని జైసల్మేర్ వద్ద ఇండియన్ ఎయిర్‌పోర్స్?కు చెందిన తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ కుప్పకూలింది. శిక్షణ సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.ఓ స్టూడెంట్ హాస్టల్ భవనం వద్ద తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ శకలాలు పడ్డాయి. దీంతో ఆ ప్రదేశంలో భారీ స్థాయిలో మంటలు వ్యాపించాయి. ఎయిర్‌క్రాఫ్ట్ ప్రమాదంలో పైలెట్ సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషయాన్ని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 'ఎక్స్' (ట్విటర్)లో పేర్కొంది.ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. 2001లో తేజస్ ఎయిర్‌క్రాఫ్ట్ సేవలు ప్రారంభమైన తర్వాత ఇలాంటి ప్రమోదం చోటుచేసుకోవటం మొదటిసారి అని అధికారులు తెలిపారు.

## తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీకి ఝలక్

ముంబై : తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీకి మరో ఝలక్. త్వరలో పశ్చిమ బెంగాల్ బారక్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గం సిట్టింగ్ ఎంపీ అర్జున్ సింగ్ పార్టీని వీడనున్నారు.2019లో అర్జున్ సింగ్ టీఎంసీ నుండి బీజేపీలో చేరారు. బీజేపీ నుంచి బరాక్‌పూర్ లోక్‌సభ సీటును దక్కించుకున్నారు. ఎన్నికల్లో గెలిచారు. అయితే 2022లో బీజేపీని వీడి మళ్లీ టీఎంసీకి వచ్చారు. ఇప్పుడు ఆయనే తిరిగి బీజేపీలో చేరనున్నారు.అందుకు ఊతం ఇచ్చేలా టీఎంసీ అధినేత్రి దీదీ సీఏఏ చట్టాన్ని వ్యతిరేకిస్తుంటే బారక్‌పూర్ ఎంపీ మాత్రం స్వాగతించారు. సిటిజన్‌షిప్ అమెండ్‌మెంట్ యాక్ట్(సీఏఏ)పై కేంద్రం తీసుకున్న నిర్ణయం తనకు సంతోషంగా ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.సీఏఏ అమలుతో 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలే మళ్లీ రిపీట్ అవుతాయని జోస్యం చెప్పారు. దీంతో ఆయన టీఎంసీ నుంచి బీజేపీలోకి చేరడం ఖాయమని ఆ రాష్ట్ర రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కాగా, 2019 లోక్‌సభ ఎన్నికల్లో కమలం అనూహ్యంగా పుంజుకుంది. ఏకంగా 41 శాతం ఓటింగ్‌తో 42 స్థానాల్లో 18 స్థానాల్ని కైవసం చేసుకుంది.






# మహేష్ బాబు.. చరిత్రలోనే ఫస్ట్ టైమ్ ఇలా



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కి ప్రేక్షకుల ముందుకి వచ్చిన చిత్రం గుంటూరు కారం. సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన ఈ మూవీ యావరేజ్ టాక్ తెచ్చుకుంది. కేవలం సూపర్ స్టార్ మహేష్ బాబు ఇమేజ్ తోనే మూవీకి ఆ మాత్రం పాజిటివ్ టాక్ అయిన వచ్చింది. సినిమాలో ఎక్కడగా కూడా త్రివిక్రమ్ మార్క్ డైలాగ్స్, ప్రెజెన్స్ కనిపించలేదని సినీ విశ్లేషకులు అభిమానులు కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మూవీ రిలీజ్ అయ్యి రెండు నెలలు అవుతోంది. ఓటీటీలో కూడా మూవీ రిలీజ్ అయిపోయింది. డిజిటల్ ఆడియన్స్ ని కొంత వరకు ఈ మూవీ మెప్పించింది. అయితే ఈ సినిమాకి సంబందించిన ఇంటరెస్టింగ్ న్యూస్ ఇప్పుడు ఒకటి తెరపైకి వచ్చింది. గుంటూరు కారం నుంచి ఏడో సాంగ్ ని రిలీజ్ చేయడానికి చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తుందంట. మూవీ రిలీజ్ అయిన రెండు నెలల తర్వాత, ఆడియన్స్ కూడా సినిమా గురించి పూర్తిగా మరిచిపోయిన తర్వాత సాంగ్ ఎందుకు రిలీజ్ చేస్తున్నారనేది క్లారిటీ లేదు. అయితే సినిమా చరిత్రలోనే ఇలా చేయడం మొదటి సారి అనే మాట వినిపిస్తోంది. ఇప్పటి వరకు ఏ ఒక్కరు కూడా మూవీ రిలీజ్ అయ్యి రెండు నెలల తర్వాత సాంగ్స్ రిలీజ్ చేసే ప్రయత్నం చేయలేదు. గుంటూరు కారం సినిమా విషయంలో మాత్రం ఇది సాధ్యం అవుతుంది. దీనిపై చిత్ర యూనిట్ ఏమైనా క్లారిటీ ఇస్తుందా అనేది తెలియాల్సి ఉంది. మూవీ లెంత్ ఎక్కువ కావడంతో షూట్ చేసిన ఒక సాంగ్ ని పక్కన పెట్టారు. దానిని వృధా చేయడం ఇష్టం లేక డిజిటల్ కాపీకి ఆ సాంగ్ ని అదనంగా యాడ్ చేయబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. మరి ఈ సాంగ్ ఏ మేరకు ఆడియన్స్ ని మెప్పిస్తుంది అనేది వేచి చూడాలి. సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం జక్కన్నతో చేయబోయే సినిమా కోసం రెడీ అవుతున్నాడు. ఇప్పటికే ఒప్పుకున్న కమర్షియల్ యాడ్ షూట్స్ కూడా కంప్లీట్ చేసి మొత్తం మూడేళ్ళ పాటు రాజమౌళి సినిమా కోసం వెచ్చించనున్నాడంట. మూవీలో క్యారెక్టర్ కోసం ప్రత్యేకంగా సిద్ధం అవుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. అలాగే రాజమౌళి సినిమా రేండు భాగాలుగా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా కోసం దాదాపు 1500 కోట్ల బడ్జెట్ ఫిక్స్ చేసే అవకాశం ఉన్నట్లు టాక్. రాజమౌళి ఇప్పటివరకు చేసిన సినిమాలు ఒక లెక్క. రాబోయే మహేష్ సినిమా మరొక లెక్క అనే విధంగా ఉండబోతోంది. ఇక సినిమా రెగ్యులర్ షూటింగ్ కంటే ముందు రెండు నెలల వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు సమాచారం.

# టైటానిక్ సరసన ఆర్ ఆర్ ఆర్ ఎలా సాధ్యమంటే?

'టైటానిక్'..'మిషన్ ఇంపాజిబుల్'..' జాన్విక్'..'ది మ్యాట్రిక్స్'..'హరాల్డ్ లాయిడ్' లాంటి ప్రఖ్యాత హాలీవుడ్ చిత్రాల సరసన భారతీయ చిత్రం..తెలుగు సినిమా 'ఆర్ ఆర్ ఆర్' నిలిచింది అన్న సంగతి ఎంత మంది కి తెలుసు? ఆస్కార్ అవార్డు అందుకున్నా మళ్లీ ఆస్కార్ పై ఆర్ ఆర్ ఆర్ నిలిచింది? అన్నది ఎంత మంది గుర్తించారు? అవును ఆస్కార్ గెలుచుకున్న ఆర్ ఆర్ ఆర్ ఈ ఏడాది ఆస్కార్ వేడుకల్లోనూ తళుక్కు మంది. సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలు రూపొందించే స్టంట్ మాస్టర్ల గొప్పతనాన్ని తెలియజేస్తూ డాల్బీ థియేటర్లో ఓ వీడియోని ప్రదర్శించారు. అందులో చార్లీ చాప్లిన్ నటించిన 'హరాల్డ్ లాయిడ్'.. 'టైటానిక్' ఇంకా పైన చెప్పిన సినిమాలన్నింటితో పాటు 'ఆర్ ఆర్ ఆర్' చిత్రం కూడా ఉంది. 'ఆర్ ఆర్ ఆర్' సినిమా లోని యాక్షన్ సన్నివేశాల్ని కూడా ఈ వీడియోలో జత చేయడం విశేషం. ఇంకా విక్ డ్ విభాగంలోని 'ఆర్ ఆర్ ఆర్' లోని 'నాటు నాటు' పాటని కూడా ప్రదర్శించారు. దీంతో ఆర్ ఆర్ ఆర్ కి మరోసారి ఆస్కార్ వేదికపై అరుదైన గౌరవం దక్కినట్లు అయింది. ఇంతవరకూ ఏ భారతీయ సినిమాకి ఈ అవకాశం రాలేదు. కేవలం నామిషన్ల వరకూ వెళ్లి వెనక్కి రావడం తప్ప ఇంతటి గొప్ప స్థానం ఏ సినిమాకి దక్కలేదు. గత ఏడాది ఆస్కార్ అందుకున్న నాటు నాటు పాటకు మరుసటి ఏడాది కూడా ప్రదర్శించడం అంటే సామాన్య విషయం కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఆసినిమాకి ప్రత్యేకమైన గుర్తింపు ఉంటే తప్ప సాధ్యం కానిది. ఆస్కార్ అవార్డు కంటే ముందే 'ఆర్ ఆర్ ఆర్' పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ లో సంచలనమైంది. ఓటీటీ ద్వారా పాన్ వరల్డ్ లో 'ఆర్ ఆర్ ఆర్' సక్సెస్ సాధించంతోనే ఇది సాధ్యమైంది. అలాగే హాలీవుడ్ లెజెండరీ డైరెక్టర్ జెమ్స్ కామెరాన్ లాంటి వాళ్లు 'ఆర్ ఆర్ ఆర్' ని ఆకాశానికి ఎత్తడం కూడా ఈ ఖ్యాతికి కారణమైంది. ఈ సందర్భంగా 'ఆర్ ఆర్ ఆర్' బృందం సంతోషం వ్యక్తం చేసింది.

# పగటిపూట నిద్ర మిమ్మల్ని ఇబ్బందిపెడుతుందా? అయితే ఇలా చెయ్యండి!!

నిద్ర.. చాలామంది జీవితంలో ఇది అతిపెద్ద సమస్య. రాత్రిపూట నిద్రపోకపోవడం కొంతమంది సమస్య అయితే, పట్టపగలు విపరీతమైన నిద్ర వస్తూ ఉండడం మరికొంతమంది సమస్య. పగటిపూట నిద్ర రావడం అనేది ప్రస్తుతం చాలామంది ఫేస్ చేస్తున్న ప్రధాన సమస్య. అయితే పగటిపూట నిద్ర ఏమాత్రం మంచిది కాదని వైద్య నిపుణులు చెప్తున్నారు. పగటిపూట నిద్రపోతే పనిచేయాలని అనిపించకపోవడం మాత్రమే కాకుండా, మీ ఉత్పాదక శక్తి కూడా దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి పగటిపూట పనిచేస్తున్న సమయంలో విపరీతమైన నిద్ర వస్తుంది. దీంతో వారు వారు చేసే ముఖ్యమైన పనిని పూర్తి చేయడానికి చాలా ఇబ్బందిని ఎదుర్కొంటారు.




అయితే ఇలాంటి సమస్యను ఫేస్ చేస్తున్నవారు కొన్ని చిట్కాలను పాటిస్తే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ పగటి నిద్ర నుంచి ఉపశమనం ఇచ్చే ఆ చర్యలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చాలామంది రాత్రి సమయంలో ఎక్కువగా మెలకువగా ఉండి పగటిపూట నిద్రపోతూ ఉంటారు. అలా నిద్రపోయే వారిలో స్లీపింగ్ సైకిల్ చెడిపోతుంది. స్లీపింగ్ సైకిల్ చెడిపోతే శారీరకంగానూ అనేక రుగ్మతలు వస్తాయి. సదరు వ్యక్తుల మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కాబట్టి పగటిపూట నిద్రను నివారించడానికి ముందు రాత్రి పూట నిద్రపోయే సమయాన్ని సెట్ చేసుకోవాలి. రాత్రి 7 నుండి 8 గంటల పాటు నిద్ర పోతే పగటిపూట నిద్ర సమస్య రాదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఇక పగటిపూట నిద్రకు అలవాటు పడితే కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, నిద్ర వచ్చినట్టు అనిపిస్తే పదినిమిషాలపాటు నడక మిమ్మల్ని శక్తివంతం చేస్తుందని, నిద్ర పోకుండా ఆపుతుంది అని చెబుతున్నారు. అప్పటికి కూడా మిమ్మల్ని నిద్ర దేవత ఆవహిస్తుంటే ఒక గంట సేపు నిద్రపోయి ఆపై మళ్ళీ ఫ్రెష్ గా లేచి పని చేసుకోవాలని సూచిస్తున్నారు. రాత్రిపూట నిద్రపోకపోతేనే పగటిపూట నిద్ర వస్తుందని, ఈ సమస్య ఉత్పన్నం కాకుండా ఉండాలంటే రాత్రి నిద్రపై ఎక్కువ ఫోకస్ పెట్టాలని చెబుతున్నారు. ఏపీకి మళ్లీ జగనే సీఎం రాత్రి నిద్ర పోకుంటే పగలంతా బద్ధకంగా నిద్ర వస్తున్నట్టుగా, సోమరితనంగా అనిపిస్తుందని చెబుతున్నారు. పగటిపూట ఎక్కువగా మంచం మీద పడుకోవడం మానుకోవాలని, అప్పుడు పగటిపూట నిద్ర రాకుండా ఉంటుందని చెబుతున్నారు. ఏదిఏమైనా రాత్రి నిద్ర మనిషి జీవితంలో కీలకమైన భాగమని పదే పదే చెబుతున్నారు వైద్యనిపుణులు.

# ఊపిరితిత్తులను శుభ్రం చేసే ఆహారాలు.. తప్పక తినండి!!

చాలామంది ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు ఊపిరితిత్తులను శుభ్రపరుచుకోవాలి అంటే కొన్ని రకాల పదార్థాలను ఆహారంలో భాగం చేసుకుంటే మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద వైద్య నిపుణులు. కొన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు ఊపిరితిత్తుల ఆరోగ్యానికి మేలు చేసినట్టే, కొన్ని రకాల ఇంట్లో ఉపయోగించే ఆయుర్వేద పదార్థాలు కూడా మేలు చేస్తాయి. ఊపిరితిత్తులను శుభ్రపరిచే ఆహారాలలో తేనె చాలా ముఖ్యమైనది. తేనే ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా మేలు చేస్తుంది. తేనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతాయి. అందుకే ప్రతిరోజు ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం ఒక స్పూన్ తేనెను క్రమం తప్పకుండా తీసుకుంటే మంచిది. విజయవాడవాసులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన జగన్ అంతేకాదు పసుపు కూడా ఊపిరితిత్తులను శుభ్రపరుస్తుంది. ఊపిరితిత్తులను శుభ్రం చేసే క్రమంలో పచ్చి పసుపును వాడడం ఎంతో మంచిది అని చెబుతున్నారు. పచ్చి పసుపు కొమ్ముని నమిలి తినినా, లేక పచ్చి పసుపును దంచి పాలల్లో కలుపుకొని తాగినా మంచి ఫలితం ఉంటుంది. దీనివల్ల ఊపిరితిత్తులు శుభ్రపడతాయి అని చెబుతున్నారు. ఇక పచ్చి పసుపును వారానికి మూడు నాలుగు సార్లు తింటే సరిపోతుందని, ఇది శ్వాసకోశ సంబంధమైన సమస్యలను తగ్గించడానికి సహజంగా పనిచేసే నివారిణి అని చెబుతున్నారు. అంతేకాదు పసుపు రోగనిరోధక శక్తిని కూడా పెంపొందిస్తుందని చెబుతున్నారు.

# సందీప్ కిషన్.. అనుకున్నట్లే ధమాకా కాంబో!

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్.. ఇటీవల ఊరు పేరు భైరవకోన మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఎప్పటి నుంచో హిట్ కోసం ఎదురుచూస్తున్న ఈ కుర్ర హీరోకి లేటెస్ట్ గా దక్కింది. వీఐ ఆనంద్ తెరకెక్కించిన ఈ సినిమాకు మిక్స్ డ్ టాక్ వచ్చినా.. థియేటర్లు మాత్రం హౌస్ ఫుల్ అయ్యాయి. వసూళు కూడా బాగానే వచ్చాయి. ప్రస్తుతం ఓటీటీలో ఈ సినిమా అదరగొడుతోంది. అయితే సినిమాల విషయంలో ఆచితూచి అడుగులేసే సందీప్ కిషన్.. ఇటు టాలీవుడ్ తో పాటు మిగతా భాషల చిత్రాల్లో క్యామియో రోల్స్ చేస్తున్నారు. ధనుష్ కెప్టెన్ మిల్లర్ లో తన నటనతో అదరగొట్టారు. ప్రస్తుతం ఈ యంగ్ హీరో మంచి లైనప్ ను సెట్ చేసుకున్నారు. మాయావన్-2 సినిమా షూటింగ్ ను పూర్తి చేస్తున్నారు. తెలుగు, తమిళంలో ద్విభాషా చిత్రంగా ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతోంది. తాజాగా సందీప్ కిషన్ కొత్త సినిమా అనౌన్స్మెంట్ వచ్చింది. ధమాకా మూవీ దర్శకుడు నక్కిన త్రినాథరావు డైరెక్షన్ లో సినిమా చేయనున్నట్లు వస్తున్న వార్తలు నిజమయ్యాయి. సందీప్ కిషన్ కెరీర్ లో ల్యాండ్ మార్క్ 30వ చిత్రంగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన మంగళవారం వచ్చింది. ఈ మూవీని ఏకే ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి వరుస హిట్ల తర్వాత హ్యాట్రిక్ హిట్ సాధించడానికి ఈ రెండు ప్రొడక్షన్ హౌస్ లు మళ్లీ జతకట్టాయి. ఇక త్రినాథ రావు నక్కిన, ప్రసన్న కుమార్ బెజవాడది సక్సెస్ కాంబోనే. ఇప్పటికే వీరిద్దరు కలిసి ధమాకా సహా అనేక బ్లాక్ బస్టర్ లను అందించారు. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కనున్న ూఐ30కి ప్రసన్న కుమార్ కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్ లను అందించనున్నారు. విభిన్నమైన కాన్సెప్టులతో అలరించే సందీప్ కిషన్ తన ల్యాండ్ మార్క్ మూవీలో నెవ్వర్ బిఫోర్ పాత్రలో కనిపించనున్నారు. హైక్వాలిటీ ప్రొడక్షన్, టెక్నాలజీ తో భారీ స్థాయిలో రూపొందనున్న ఈ సినిమాలో త్రినాథరావు నక్కిన, ప్రసన్న మార్క్ ఎంటర్టైన్మెంట్ పక్కాగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన



# సృష్టి, స్థితి, లయలతో విశ్వంభర ఎంట్రీ..!




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ఠ దర్శకత్వంలో 'విశ్వంభర' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. చాలా ఏళ్ల తర్వాత చిరంజీవితో కలిసి త్రిష నటిస్తోంది. ఈ సినిమాలో త్రిష డబుల్ రోల్ అనే ప్రచారం జరుగుతోంది. ఆ విషయమై ఇంకా క్లారిటీ రాకుండానే మరో వార్త ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా ఎంట్రీ సన్నివేశంను అద్భుతమైన గ్రాఫిక్స్ వర్క్ తో విజువల్ వండర్ గా దర్శకుడు ప్లాన్ చేస్తున్నాడట. సృష్టి, స్థితి, లయ లకు సంబంధించిన కొన్ని ఫాంటసీ సన్నివేశాలు మరియు చిరంజీవి చాలా పవర్ ఫుల్ అని ముందే చూపించే విధంగా సన్నివేశం ఉండబోతుందని లీక్ లు వస్తున్నాయి. దర్శకుడు తనకు వచ్చిన ఈ మెగా ఆఫర్ ను సద్వినియోగం చేసుకుని ఇండస్ట్రీ లో టాప్ దర్శకుల జాబితాలో చేరిపోవాలని భావిస్తున్నాడు. అందుకు తగ్గట్లుగా ప్లాన్ చేస్తున్నాడట. చిరంజీవిని ఫ్యాన్స్ ఎలా చూడాలి అనుకుంటున్నారో అలాగే ఈ సినిమాలో చూడబోతున్నారు అని ఆ మధ్య చెప్పుకొచ్చాడు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో ఈ సినిమా భారీ బడ్జెట్ తో రూపొందుతోంది. ఈ ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ సినిమాకు గాను కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నాడు. హిట్లర్ సినిమాలో మాదిరిగా అన్న చెల్లి అనుబంధంకు సంబంధించిన సన్నివేశాలు ఈ సినిమాలో ఉంటాయట. సినిమా భారీ స్టార్ కాస్ట్ తో ఉంటుందని సమాచారం అందుతోంది.

# ధోనీ వారసుడు ఎవరు?.. సీఎస్కే సమాధానమిదే..!



ఐపీఎల్‌లో తిరుగులేని చెన్నై సూపర్ కింగ్స్17వ సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా అడుగు పెట్టనుంది. ఆ జట్టుకు ఐదు ట్రోఫీలు అందించిన మహేంద్ర సింగ్ ధోనీ కి బహుశా ఇదే ఆఖరి సీజన్ కావొచ్చు. దాంతో, 'చెన్నై భావి కెప్టెన్ ఎవరు?' అనే చర్చ అభిమానుల్లో మొదలైంది. ఒక రోజు క్రిత సీఎస్కే మాజీ ఆటగాడు అంబటి రాయుడుఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'రోహిత్ శర్మను ఎల్లో జెర్సీలో చూడాలని ఉంద'ని అతడు అన్నాడు. దాంతో, 'ధోనీ వారసుడు ఎవరు?' అనే ప్రశ్నకు ఫుల్‌స్టాప్ పెట్టాలని సీఎస్కే నిర్ణయించుకుంది. తాజాగా చెన్నై ఫ్రాంచైజీ సీఈఓ కాశీ విశ్వనాథన్ ఒక యూట్యూబ్ షోలో మాట్లాడుతూ.. 'ధోనీ తర్వాత కెప్టెన్ ఎవరు? అనే విషయమై చర్చిస్తున్నాం. అయితే.. చెన్నై భావి సారథి ఎవరు? అనే విషయమై మా యజమాని ఎన్ శ్రీనివాసన్ ఒక మేసెజ్ ఇచ్చాడు' అని వెల్లడించాడు. 'అవును.. సీఎస్కే కొత్త కెప్టెన్ గురించి అంతర్గత చర్చలు జరుగుతున్నాయి. ఈ సమయంలో మా ఓనర్ శ్రీనివాసన్ స్పష్టంగా ఒకటే చెప్పాడు. సకెప్టన్, వైస్ కెప్టెన్ ఎవరు? అనే విషయాలు మాట్లాడొద్దు. ఆ అంశాన్ని కెప్టెన్, కోచ్‌లకు వదిలేద్దాం. వాళ్లు నిర్ణయం తీసుకొని నాకు చెప్తారు. ఆ మెసేజ్‌ను నేను మీ అందరికీ వెల్లడిస్తాను. అప్పటివరకూ అందరం మౌనంగా ఉందాం' అని శ్రీనివాసన్ అన్నారని విశ్వనాథన్ చెప్పుకొచ్చాడు. జడేజాకు చాన్స్ ఉందా..?ధోనీ తర్వాత చెన్నై జట్టులో



అనుభవజ్ఞుడు ఎవరంటే అది రవీంద్ర జడేజానే. ఆల్‌రౌండర్‌గా చెన్నై విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న జడ్డూ.. నిరుడు ఫైనల్లో ఖతర్నాక్ ఇన్నింగ్స్‌తో జట్టుకు ఐదో ట్రోఫీ అందించాడు. దాంతో, సీఎక్కే భావి కెప్టెన్‌గా అతడే సరైనోడు అని కొందరు అంటున్నారు. కానీ, 2022లో జడేజా సారథిగా విఫలమయ్యాడు. దాంతో, మేనేజ్‌మెంట్ మళ్లీ ధోనీకే పగ్గాలు అప్పగించింది. అయితే.. 17వ సీజన్‌తో మహీ భాయ్ రిటైర్మెంట్ ప్రకటించే చాన్స్ ఉంది. మరి సారథిగా జడేజాకు అవకాశం దక్కేనా? లేదంటే కుర్రాడు రుతురాజ్ గైక్వాడ్‌కు కెప్టెన్సీ ఇస్తారా? అని అభిమానులు జోరుగా చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా 2024 ఎడిషన్ తర్వాతే సీఎస్కే యాజమాన్యం కొత్త కెప్టెన్ పేరు ప్రకటిస్తారని సమాచారం. ఐపీఎల్ 17వ సీజన్‌లో ధోనీ సేన టైటిల్ ఫేవరెట్‌గా అడుగుపెట్టనుంది. మార్చి 22న జరిగే తొలి పోరులో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో సీఎస్కే తలపడనుంది.

## సీట్ల పంపకం త్వరగా తేల్చండి : విపక్ష ఇండియా కూటమి నేతలకు ప్రకాష్ అంబేడ్కర్ లేఖ




ముంబై : రానున్న లోక్‌సభ ఎన్నికలకు మహారాష్ట్రలో ఇండియా కూటమి పార్టీలు త్వరగా సీట్ల సర్దుబాటును పూర్తి చేయాలని ఎంవీఏ నేతలను బహుజన్ వికాస్ అఘడి మాజీ చీఫ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ కోరారు. సీట్ల పంపిణీలో జాప్యంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీల మధ్య విభేదాలతో సీట్ల సర్దుబాటులో జాప్యం తలెత్తడంపై ప్రకాష్ అంబేద్కర్ విచారం వ్యక్తం చేశారు.కాంగ్రెస్, శివసేన (యూబీటీ) మధ్య దాదాపు పది సీట్లపై, కాంగ్రెస్, సేన, ఎన్సీపీ (ఎస్‌పీ)ల మధ్య దాదాపు 5 సీట్లపై ఏకాభిప్రాయం కుదరలేదని తాను అర్థం చేసుకున్నాన ని, అందుకే ఎంవీఏలో సీట్ల సర్దుబాటు ఖరారు కావడంలో జాప్యం జరుగుతున్నదని ప్రకాష్ అంబేద్కర్ ఎంవీఏ నేతలకు రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. తాను ఏఐసీసీ మహారాష్ట్ర ఇన్‌చార్జ్ రమేష్ చెన్నితలతో మాట్లాడా నని, ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేనతో చర్చలు కొలిక్కిరాకపోవడంతో పీటముడి కొనసాగుతున్నదని అన్నారు.బీజేపీ-ఆరెస్సెస్‌లను కూలదోసేందుకు సీట్ల పంపకాలపై నిర్ణయం తీసుకునేందుకు వీలైనంత త్వరగా తనను కలవాలని వీబీఏ నేత ప్రకాష్ అంబేద్కర్ కాంగ్రెస్‌ను కోరారు. మరోవైపు ప్రకాష్ అంబేద్కర్‌తో సంప్రదింపులు కొనసాగుతున్నాయని, ఆయన త్వరలో ఇండియా కూటమిలో చేరతారని మహారాష్ట్ర విపక్ష నాయకుడు, కాంగ్రెస్ నేత విజయ్ వడెట్టివర్ తెలిపారు. రాహుల్ గాంధీ చేపడుతున్న యాత్రలో పాల్గొనాలని ఇండియా కూటమి తరపున ప్రకాష్ అంబేద్కర్‌ను ఆహ్వానిస్తామని చెప్పారు.

## స్వల్ప లాభంతో ముగిసిన సెన్సెక్స్.. ఫ్లాట్‌గా ముగిసిన నిఫ్టీ..!




దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిశాయి. సోమవారం మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిసిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం సూచీలు ఫ్లాట్‌గా మొదలయ్యాయి. ఆ తర్వాత కోలుకొని కోలుకున్నాయి. ప్రారంభంలో సూచీలు పడిపోయినా.. తిరిగి పుంజుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 73,516.42 పాయింట్ల వద్ద ట్రేడింగ్ మొదలైంది. ఇంట్రాడేలో కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఒక దశలో 74,004.16 పాయింట్ల గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 165.32 పాయింట్ల లాభంతో 73,667.96 వద్ద ముగిసింది. నిఫ్టీ ఫ్లాట్‌గా ముగిసింది. కి్రతం సెషన్‌తో పోలిస్తే నిఫ్టీ 22,335.70 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత 22,452.55 పాయింట్ల గరిష్ఠానికి పెరిగింది.ఆ తర్వాత ఒడిదొడుకులను ఎదుర్కొన్నది. చివరకు 3.05 పాయింట్లు పెరిగి.. 22,335.70 వద్ద స్థిరపడింది. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, ఎల్‌టీఐఎండ్‌ట్రీ, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్ టాప్ గెయినర్లు నిలిచాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ నష్టపోయాయి. సెక్టోరల్‌లో ఐటీ మినహా మిగిలిన అన్ని సూచీలు రియాల్టీ ఇండెక్స్ దాదాపు 3.5 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ 2 శాతం చొప్పున క్షీణించగా, క్యాపిటల్ గూడ్స్, ఎఫ్‌ఎంసీజీ, హెల్త్‌కేర్, మెటల్, పవర్ ఇండెక్స్ ఒక్కొక్కటి ఒక్కోశాతం పడిపోయాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 2 శాతం పతనమయ్యాయి.

## కాంగ్రెస్‌పై మండిపడ్డ మహారాష్ట్ర సీఎం.. కారణం ఇదే..

2024 ఎన్నికల తర్వాత బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందని ఎంపీ 'అనంత్ కుమార్ హెగ్డే' చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా విమర్శిస్తోంది. ఈ విమర్శలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి 'ఏక్‌నాథ్ షిండే' మండిపడ్డారు. అనంత్ కుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే.. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో



ప్రసంగిస్తూ.. బీజేపీపై విరుచుకుపడ్డారు. బీఆర్ అంబేద్కర్‌పై బీజేపీకి నమ్మకం ఉంటే రాజ్యంపై వ్యాఖ్యానించిన వ్యక్తిని పార్టీ నుంచి తరిమికొట్టాలి. ఇలాంటి విషయాలపైన మోడీ మౌనంగా ఉంటారు, మరోవైపు రాజ్యాంగాన్ని పరిరక్షించడం గురించి చెబుతుంటారని ఖర్గే అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా ఆమోదించకపోవడం దురదృష్టకరం. ఒక వైపు, రాజ్యాంగాన్ని ఎప్పటికీ మార్చబోమని ప్రధాని చెబుతారు. మరోవైపు, సవరించడానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమని చెబుతుంటారని అన్నారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో దేశ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అత్యున్నత స్థానాన్ని కలిగి ఉంది.

# మారుతున్న రాజకీయ సమీకరణాలు

### వేం నరేందర్ రెడ్డితో గుత్తా అమిత్ భేటీ
### కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం
### భువనగిరి టిక్కెట్ కోసం యత్నాలు

హైదరాబాద్,మార్చి12 : శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆయన తనయుడు అమిత్ రెడ్డి కాంగ్రెస్ వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది. మంగళవారం ఉదయం గుత్తా అమిత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు, సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి ఇంట్లో ప్రత్యక్షమయ్యారు. కాంగ్రెస్ టికెట్ కోసమే అమిత్ రెడ్డి భేటీ అయ్యారనే చర్చ మొదలైంది. నల్లగొండ టికెట్ ను ఇప్పటికే కాంగ్రెస్ అధినాయకత్వం జానారెడ్డి కుమారుడు కుందూరు రఘువీర్ రెడ్డికి ప్రకటిచింది. భువనగిరి స్థానాన్ని పెండింగ్ లో పెట్టింది. అమిత్ రెడ్డి భువనగిరి టికెట్ ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగానే వేం నరేందర్ రెడ్డిని కలిసినట్టు ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ టిక్కెట్ ఇచ్చేందుకు సిద్ధమైనా వెనుకడుగు అమిత్ వేస్తున్నట్లు తెలుస్తోంది. గుత్తా అమిత్ కు నల్లగొండ లేదా భువనగిరి టిక్కెట్ ఇచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమైనప్పటికీ బీఆర్ఎస్ లో ఉన్న స్థానిక రాజకీయాల కారణంగా ఆయన తన కుమారుడ్ని కాంగ్రెస్‌లోకి పంపాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితో గుత్తా వర్గయులకు సరిపడటం లేదు. టిక్కెట్ ఇచ్చినా జగదీష్ రెడ్డి వర్గం సహకరించదన్న కారణంగా వారు బయటకు రావాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అయితే భువనగిరి టిక్కెట్ ను కాంగ్రెస్ రెడ్డి వర్గానికి కేటాయిస్తుందా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. శాసనమండలి చైర్మన్ గా ఉన్న గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా పార్టీ మారితే బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దెబ్బ అనుకోవచ్చు. ఎందుకంటే అసెంబ్లీలో ఓడిపోయినా.. ఇప్పటికీ తెలంగాణ శాసనమండలిలో... బీఆర్ఎస్ కే మెజార్టీ ఉంది. కీలకమైన బిల్లులు ఏమైనా మండలికి వచ్చినప్పుడు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే అవకాశం ఉంటుంది. ఇప్పుడు మండలి చైర్మన్ కూడా కాంగ్రెస్ వైపు మారిపోతే ఇబ్బంది పోతుంది. గుత్తా సుఖేందర్ రెడ్డి, ఆయన కుమారుడు పార్టీ మారకుండా ఉండేందుకు కేటీఆర్ సంప్రదింపులు జరుపుతున్నారు

. అయితే గుత్తా కుటుంబీకులు స్పందించడం లేదని తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయినప్పటి నుండి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. పెద్ద ఎత్తున నేతలు ఇతర పార్టీల్లోకి వలస పోతున్నారు. రెండు జాతీయ పార్టీలు బలంగా కనిపిస్తూండటంతో ఆ పార్టీల వైపు మొగ్గుతున్నారు. బీఆర్ఎస్ టిక్కెట్లు ఇస్తామని చెబుతున్నప్పటికీ పార్టీలు మారిపోతూండటం ఆశ్చర్యకరంగా మారింది. ఈ పరిణామాల్ని ఎలా డీల్ చేయాలో తెలియక.. బీఆర్ఎస్ నేతలు తంటాలు పడుతున్నారు.

# రంజాన్ మాసం ప్రారంభం



### కఠిన ఉపవాస దీక్షలకు విశేషం

హైదరాబాద్,మార్చి12 :నెలవంక దర్శనంతో రంజాన్ మాసం ప్రారంభమైంది. మంగళవారం నుండి నెలరోజులపాటు ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తారు. అత్యంత కఠినమైన దీక్షలతో ఉపవాసం చేయడం ఈ మాసం విశేషంగా చెప్పుకోవాలి. ఉపవాస దీక్షలో ఉన్నవారు ఎలాంటి ఆహారం తీసుకోరు. వేకువజాము నుంచి సాయంత్రి వరకు పచ్చిగంగ కూడా ముట్టరు. తరవాత ఉపవాసం విడుస్తారు.ఇలా నెలరోజులపాటు ఉపవాసదీక్ష చేయడం ముస్లిల పవిత్ర కర్తవ్యంగా భావిస్తారు. పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. ఓ నియమబద్ధమైన జీవితానికి ఇది తార్కారణంగా నిలుస్తుంది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించిన సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్‌ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించుకోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది. ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది ఆలోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ప్రతి ఒక్కరూ దీనిని పవిత్ర కార్యంగా అల్లాహ్ కోసం నియమ నిబంధనలతో పాటించడం బహుశా అరుదైన విశేషమైన ప్రక్రియగా చూడాలి. ఇందులో ఆరోగ్య సూత్రాలూ ఇమిడి ఉన్నాయి. భగవంతుడిపై ప్రేమా ఉంది. కఠిన ఆచారమూ ఉంది. రోజా మనలో ఉన్న మాలిన్యాన్ని కడిగేయడానికి ప్రయత్నిస్తుంది. చెడుకు దూరం చేసి.. సత్ప్రవర్తనవైపు నడిపిస్తుంది. ఖురాన్‌లో రోజా అంటే ఉపవాసం ప్రాధాన్యాన్ని అల్లాహ్ వెల్లడించారు. దీని ప్రకారం ప్రతి ముస్లిం తప్పక ఉపవాసం పాటించాల్సిందే. పేద వారి ఆకలి ఎలా ఉంటుందో తెలియజేయడమే దీని పరమార్థం. ఉపవాస నియమాలు ఎలా ఉంటాయంటే.. వేకువజామున 4 గంటల లోపు (సహర్) భోజనాది కార్యక్రమాలు పూర్తిచేయాలి. మళ్లీ సాయంత్రం 6.30 వరకు (ఇఫ్తార్) వరకు ఎటువంటి ఆహారం, నీరు తీసుకోకూడదు. లాలాజలం కూడా మింగకూడదు. రోజూ సుమారు 14 గంటల వరకు ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. సహర్ తో మొదలై ఇఫ్తార్‌తో రోజా ముగుస్తుంది. రోజాలకు సహర్, ఇఫ్తార్‌లు ప్రాణప్రదం. ముస్లింలు ఉపవాసం పాటించడానికి ముందు తెల్లవారుజామున

భుజించడాన్ని సహర్ అంటారు. ఫజర్ నమాజ్‌కు ముందే లేచి తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా గడపవచ్చు. దైవారాధనలు, ఖురాన్ పారాయణం చురుగ్గా చేసుకో వచ్చు. ఇదే సహర్‌లో ఉన్న శుభం. అల్లాహ్ అనుమతించిన వేళలో ఆహారం తీసుకోవడం ద్వారా.. ఉపవాసం పాటించాలన్న దైవాజ్ఞను నిర్వర్తించగలిగే శక్తి వస్తుంది. సాధారణంగా అంత తెల్లవారుజామున ఆహారం తీసుకోవాలని అనిపించదు. కానీ, సహర్ భుజించకపోతే నిస్సత్తువ ఆవహిస్తుంది. దైవారాధనలో ఏకాగ్రత సడలుతుంది. ఉపవాసం అంటే శరీరాన్ని కృశింపజేసుకోవడం కాదు. దైవంపై మనసు నిలపడం అని గ్రహించాలి. అందుకే సహర్ భుజించి సాయంత్రం వరకు దైవారాధనలో కాలం గడపాలి. బాలింతలకు, ప్రయాణంలో ఉన్నవారికి, రోగగ్రస్థులకు ఈ ఉపవాసం నుంచి మినహాయింపు ఉంటుంది. అయితే బాలింతలు, ప్రయాణంలో ఉన్నవారు ఆ తర్వాత వీటిని ఆచరించాల్సి ఉంటుంది. ఉపవాసం ఉన్న వ్యక్తి చెడుతలంపులకు దూరంగా ఉండాలి. అబద్ధాలు చెప్పకూడదు. ఘర్షణలకు దిగకూడదు. ఎవరైనా ఘర్షణకు దిగినా.. నేను ఉపవాసంలో ఉన్నానంటూ చెప్పుకుని తప్పుకోవాలి.

# సన్నరకం ధాన్యం సాగుపై రైతుల ఆసక్తి

### ధాన్యం ధరల పెరుగుదలతో మారుతున్న తీరు
### వ్యాపారులు, మిల్లర్లతో రైతుల ఒప్పందాలు

నిజామాబాద్,మార్చి12 : జిల్లాలో యాసంగి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. యాసంగిలో సన్న వరి వేయడంతో రైతులు సాగులో నిమగ్నమయ్యారు. దొడ్డురకాలకు డిమాండ్ లేకపోవడంతో సన్న రకాలపై రైతులు మొగ్గు చూపుతున్నారు. ప్రధానంగా సన్నబియ్యం ధరలు అనూహ్యంగా పెరగడం, మార్కెట్లో డిమాండ్ పెరగడంతో రైతులు ఈ రకాలకు మొగ్గు చూపారు. దీంతో అమ్మకాల్లో పెద్దగా ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు. గతేడాది నుంచి ఇదే పద్ధతి అవలంబిస్తున్నారు. రైతులు ఆరుతడి పంటలను సైతం ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. జిల్లాలో పంటల సాగు వాస్తవ పరిస్థితిని తెలుసు కునేందుకు వ్యవసాయ అధికారులు క్లస్టర్‌ల వారీగా క్రాప్ బుకింగ్‌ను చేస్తున్నారు. ప్రతి గ్రామ పరిధిలోకి వ్యవసాయశాఖ అధికారులు వెళ్లి క్రాప్ బుకింగ్ యాప్ ద్వారా సర్వే నెంబర్‌లను నమోదు చేస్తున్నారు. సర్వే మ్యాప్‌లో రైతులు వేసిన పంటల వాస్తవ పరిస్థితిని గుర్తించి విస్తీర్ణాన్ని నమోదు చేస్తున్నారు. ఏయే పంటలు వేశారో వివరాలను నమోదు చేస్తున్నారు. వరితో పాటు ఏ పంటలు ఎక్కువగా వేశారో వాటిని నమోదు చేస్తున్నారు. పంటల మార్పిడికి రైతులు మొగ్గుచూపారా లేదా అనే అంశాలను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వివరాలను తెలుసుకుంటున్నారు. మొత్తం జిల్లాలో సాగైన పంటల విస్తీర్ణం, వాటి వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపించారు. జిల్లాలో గత సంవత్సరంతో పోలిస్తే 30వేల ఎకరాల్లో వరి సాగు తగ్గింది. ప్రస్తుతం మూడున్నర లక్షల ఎకరాల్లో సాగు కావడం వల్ల 8లక్షల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడి రానుంది. జిల్లాలో వరి ఎక్కువ సాగు చేయడం వల్ల రైతులు ధాన్యం అమ్ముకునేందుకు తిప్పలు పడే పరిస్థితులు ఏర్పడనున్నాయి. జిల్లాలో వర్ని, మోస్రా, చందూర్, కోటగిరి, రుద్రూర్ మండలాల పరిధిలో వరి సాగును ముందుగా చేశారు. ఈ నెలాఖరు నుంచి వరి కోతలను మొదలు పెట్టనున్నారు. ఈ మండలాల పరిధిలోని రైతులు ఇప్పటికే సూర్యాపేట, కర్నూల్, బల్లారి వ్యాపారులతో ఒప్పందాలను చేసుకుంటున్నారు. వరికోతలు మొదలుపెట్టగానే వారికే ధాన్యాన్ని అమ్మేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో సన్న రకాలు సాగుచేసిన రైతులతో రైస్ మిల్లర్‌లు కూడా ఒప్పందాలు చేసుకుంటున్నారు. తమ మిల్లులకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో రైతులు వేసిన పంటలను కొనుగోలు చేసేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. జిల్లాలో పంటల సాగు మొదట తగ్గినా.. రైతులు ఆరుతడి పంటలను వేయడంతో సాగు పెరిగిందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. క్రాప్ బుకింగ్ ద్వారా పంటల వాస్తవ పరిస్థితిని నమోదు చేశామని తెలిపారు. వరి కొంతమేర తగ్గిన ఎర్రజొన్న, సజ్జ, నువ్వులు, పొద్దుతిరుగుడు పంటలు పెరిగాయన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే కొంతమేర పంటలు తగ్గినా ఎక్కువ మొత్తంలోనే సాగు కొనసాగించారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన నెల రోజులుగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న క్రాప్ బుకింగ్ వల్ల పంటల సాగు వాస్తవ పరిస్థితి బయటపడింది. గత సంవత్సరంకంటే లక్ష ఎకరాల వరకు వరి తగ్గుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. వేసినా.. పంటల సాగు తగ్గలేదు.

## ఆ మూడు సీట్లపై వార్

హైదరాబాద్, మార్చి 12, (న్యూస్ పల్స్)లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మూడు సెగ్మెంట్లకు అభ్యర్థుల ఎంపిక విషయంలో మంత్రులు సహా కాంగ్రెస్ అగ్రనేతల మధ్య మినీ వార్ నడుస్తోంది. తమకు నచ్చిన అభ్యర్థులకు టిక్కెట్లు ఇప్పించేందుకు అగ్రనేతలు లాబీయింగ్ చేస్తున్నట్లు సమాచారం. ఉదాహరణకు ఖమ్మం టికెట్ కోసం తీవ్ర లాబీయింగ్ జరుగుతోంది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి ఇప్పటికే ఈ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. నందిని, ప్రసాద్ లకు అధిష్టానం ఆమోదం పొందేందుకు విక్రమార్క, శ్రీనివాసరెడ్డిలు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.విక్రమార్క సోదరుడు మల్లు రవి కూడా టికెట్ పై కన్నేయడం గమనార్హం. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన రవి టికెట్ ఆశించడంతో తన పదవికి రాజీనామా చేశారు. నాగర్ కర్నూల్ సెగ్మెంట్ నుంచి పోటీ చేయాలనుకుంటున్నారు. ఇప్పుడు ఖమ్మం అభ్యర్థిని ఖరారు చేయడంలో పార్టీ రాష్ట్ర నాయకత్వం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే పరిస్థితి ఉంది.

## పార్టీలకు అనుగుణంగా వాహనాలు

### వడివడిగా తయారవ్వుతున్న ప్రచార రథాలు
### పార్టీలకు అనుగుణంగా రథాలు సిద్ధం

చెన్నై,మార్చి12 : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీ నాయకులంతా ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఈ నాయకుల కోసం వాణిజ్య నగరమైన కోయంబత్తూరులో సకల సదుపాయాలతో హైటెక్ ప్రచార వాహనాలు తయారవుతున్నాయి. ఏ పార్టీకి అనుగుణంగా వాహనాలను సిద్ధం చేసే పనిలో కంట్రాక్టర్లు బిజీగా ఉన్నారు. కోయంబత్తూరులోని ఓ ప్రైవేటు సంస్థ ప్రధాన పార్టీల నాయకుల కోసం ప్రచార వాహనాల తయారీ కాంట్రాక్టును పొంది వాటిని ముమ్మరంగా తయారు చేస్తోంది. ఆయా పార్టీల నేతల సూచనలు, సలహాల మేరకు వాహనాలు రూపుదిద్దుకుంటున్నాయి. ఈ సంస్థ గతంలో రాజీవ్‌గాంధీ, కరుణానిధి, జయలలిత, డీఎండీకే చీఫ్ విజయకాంత్, కేరళ సీఎం కరుణాకరన్ తదితర నాయకుల కోసం ప్రచార వాహనాలను రూపొందించింది. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల సమీపిస్తుండటంతో ఆ సంస్థ పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖుల కోసం ప్రచార వాహనాలను తయారు చేస్తోంది. ఐదు దశాబ్దాలకు పైగా ఈ సంస్థ ప్రచార వాహనాలను తయారు చేస్తోందని వారు చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ నేతలు, ప్రముఖులకు తమ సంస్థ 95 శాతం దాకా ప్రచార వాహనాలను తయారు చేసిందన్నారు. రాష్ట్రంలోని నాయకులే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన నాయకుల కోసం ప్రచార వాహనాలు తయారు చేస్తున్నామని వివరించారు. రాజకీయ నాయకుల అవసరాలకు తగినట్టు ప్రచార వాహనాలు తయారు చేసి అందిస్తున్నామని చెప్పారు. తమ ఇళ్లలో ఉన్నట్లు ప్రచార వాహనంలో సదుపాయాలు ఉండేటట్లు తయారు చేయమని కోరుతున్నారని చెప్పారు. అందుకు తగినట్టే సోఫా, టాయ్‌లెట్, ఎల్‌ఈడీ లైట్లు, ఏసి తదితర సదుపాయాలతో ప్రచార వాహనాలను డెలివరీ చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం నాయకులంతా కొత్త సాంకేతిక పద్ధతులతో కూడిన ప్రచార వాహనాలను ఇష్టపడుతున్నారని, ఆ ప్రకారం చుట్టూ తిరిగే కుర్చీ, మీట నొక్కగానే ప్రచార వాహనంపై తెరచుకునే విశాలమైన పైకప్పు, ప్రచారవాహనం లోపల నుంచి పైకి వెళ్లేలా వెడల్పయిన మెట్లు, తమకు ఇరువైపులా సెక్యూరిటీ గార్డులు నిలిచేందుకు ఏర్పాట్లు, వాహనం చుట్టూ గుమికూడే ప్రజలను చూడగలిగేలా 360 డిగ్రీల కోణంలో తిరిగే సీసీ కెమెరాల సదుపాయంతో తయారు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతో ఇలాంటి అధునాతన వాహనాల కోసం డిమాండ్ పెరిగింది. ప్రధానంగా అధికార డిఎంకె కూడా వాహనాలను సిద్ధం చేస్తోందని సమాచారం. బిజెపి కూడా పోటీలో ఉంది.

## ఉద్యోగ ప్రకటనతో కోచింగ్ సెంటర్లకు డిమాండ్

### అప్పుడే ఉద్యోగాల కోసం యువత కుస్తీ
### ఖాళీల ఆధారంగా యువత ప్రయత్నాలు

హైదరాబాద్,మార్చి12 రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో మళ్లీ కోచింగ్ సెంటర్ల వద్ద హడావిడి మొదలయ్యింది. డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల కావడంతో వీరిలో చాలా మందికి ఉపాధి దక్కే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్‌లు వేయాలని నిరుద్యోగ యువతి, యువకులు కోరుతున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించింది. అలాగే గ్రూప్ పరీక్షలు చేపట్టింది. ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువత సర్కారు కొలువుల కోసం ఇప్పటి నుంచే కుస్తీ పడుతున్నారు. గ్రంథాలయాలు నిరుద్యోగ యువతతో నిండిపోతున్నాయి. మరికొందరు కోచింగ్ సెంటర్ల బాట పడుతున్నారు. ఉపాధి కోసం వేల మంది యువత ఎదురు చూస్తోంది. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ఉద్యోగుల భర్తీ నోటిఫికేషన్ వెలువడక పోవడంతో ఉపాధి కోసం జిల్లాల్లో వేల మంది యువతి, యువకులు ఎదురుచూస్తున్నారు. బీఈడీ, డీఎడ్ చేసిన అభ్యర్థులకు యేటా రెండు సార్లు టెట్ నిర్వహించాలి. కానీ కొన్నేళ్లుగా అది జరగడం లేదు. దీంతో ఉపాధ్యాయ వృత్తి కోర్సు చేసిన అభ్యర్థులు చాలా మంది ప్రైవేట్ పాఠశాలలో చదువులు చెప్పే అవకాశాన్ని కోల్పోయారు. పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ప్రకటన చేయడంతో జిల్లాలో నిరుద్యోగులు అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జిల్లాలో శాఖల వారీగా ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్న పోస్టులను సైతం ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో జిల్లాలోని నిరుద్యోగ యువతలో ఆశలు చిగురి స్తున్నాయి. ఇవేకాకుండా మరికొన్ని శాఖల్లోనూ వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విద్యా, వైద్యశాఖలతో పాటు పోలీసుశాఖలో ఎక్కువగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఉద్యోగాల నియామకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితిని కూడా పెంచుతూ ప్రకటించడంతో నిరుద్యోగుల్లో మరింత ఆశలను రేకెత్తిస్తోంది. ఇవే కాకుండా మరికొన్ని పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విద్యాశాఖలో ఎక్కువగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారుల నివేదికలో తేలింది. మరో 21 ప్రభుత్వ శాఖల్లో వెయ్యికి పైగా ఉద్యోగ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు పేర్కొంటున్నారు.

## హర్యానాలో రాజకీయ చదరంగం

### సిఎం పదవికి మనోహర్ లాల్ ఖట్టర్ రాజీనామా

చండీఘడ్,మార్చి12: సార్వత్రిక ఎన్నికల ముంగిట హరియాణాలో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాజాగా కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ నేత మనోహర్ లాల్ ఖట్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. మంగళవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన అనంతరం రాజీనామా చేశారు. ఆయన బాటలోనే క్యాబినెట్ మంత్రులు కూడా తమ పదవులకు రాజీనామాలు చేశారు. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న దుశ్యంత్ చౌతాలా సారథ్యంలోని జేజేపీతో లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు విషయంలో విభేదాలు రావడం ఈ పరిస్థితికి కారణమైంది. కాగా కొన్ని రోజులుగా కూటమిలో చీలికలు వచ్చే అవకాశం ఉందంటూ కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. ఉండగా 40 మంది ఎమ్మెల్యేలున్న బీజేపీ అతిపెద్ద పార్టీగా ఉంది. స్వతంత్ర ఎమ్మెల్యేల తో కలిసి తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని బీజేపీ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. కాగా గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత దుశ్యంత్ చౌతాలా నేతృత్వంలోని జేజేపీతో బీజేపీ పొత్తు కుదుర్చుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఎంపీ సీట్ల విషయంలో బీజేపీ, జేజేపీ (జననాయక్ జనతా పార్టీ) కూటమిలో ఇబ్బందులు తలెత్తడంతో ఖట్టర్ పదవి నుంచి తప్పుకొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో సంపూర్ణ మెజార్టీ ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757